క్లుప్తంగా

ఘనంగా రామాలయ ప్రతిష్ఠోత్సవాలు



దత్తిరాజేరు: దత్తి వెంకటాపురంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న గ్రామస్తులు

దత్తిరాజేరు: మండలంలోని దత్తివెంకటాపురం గ్రామంలో రామాలయ ప్రతిష్ఠోత్సవాలు రెండో రోజు శనివారం ఘనంగా నిర్వహించారు. మండ ప పునఃపూజ, ధాన్యాది వాసం, పుష్పాది వాసం, సమానాది వాసం, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, వేదపారాయణంతో రెండో రోజు కార్యక్రమాలు ముగిశాయి. మూడో రోజు ఆదివారం విగ్రహాల ఆవిష్కరణ, పూర్ణాహుతి, తదితర కార్యక్రమాలు ఉంటాయని, మధ్యాహ్నం ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

గొల్లలపేటలో 12వ తేదీన ...

బొండపల్లి: మండలంలోని గొల్లలపేట గ్రామంలో ఈనెల 12వ తేదీన రామాలయ ప్రతిష్ఠోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ఆలయం వద్ద అన్నదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పరామర్శ



కనకమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పిస్తున్న శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ

గుర్ల: సతివాడ మాజీ ఎమ్మెల్యే దివంగత పొట్నూరు సూర్యనారాయణ భార్య, పాలవలస గ్రామ సర్పంచ్ కనకమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసున్న శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పి.సురేష్‌బాబు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ శనివారం పాలవలస గ్రామం వెళ్లి సూర్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కనకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. సూర్యనారాయణ కుమారుడు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, కోడలు ఎంపీపీ ప్రమీలకు తమ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో గుర్ల, చీపురుపల్లి, నెల్లిమర్ల మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

విజయలక్ష్మికి ఎక్స్‌లెన్స్ అవార్డు



విజయలక్ష్మిని సత్కరిస్తున్న అతిథులు

శృంగవరపుకోట: యోగా, పర్యావరణ రంగాల్లో పట్టణానికి చెందిన సిమ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ విజయలక్ష్మి చేస్తున్న సేవలను గుర్తించి ఆమెకు విశాఖపట్నానికి చెందిన ప్రముఖ ట్రావెల్, టూరిజం స్వచ్ఛంద సంస్థ ట్రిల్ బ్లేజర్ ఉమెన్ ఎక్స్‌లెన్స్ అవార్డు ప్రదానం చేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖలోని దస్పల్లా మైత్రీ సభా ప్రాంగణంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విజయలక్ష్మిని సత్కరించారు. రచయిత్రి జాలాది విజయ, ఫిల్మ్ మేకర్ ఏ.ఎం.ప్రసాద్, ప్రముఖ దర్శకుడు మణిభూషణ్ ఆమెకు జ్ఞాపిక, ధ్రువపత్రాన్ని అందజేశారు. జియో వ్యవస్థాపకులు బి.రామకృష్ణ, నేషనల్ ట్రైనర్ జ్యోతి, డాక్టర్ షాలిని, సీనియర్ జర్నలిస్టు ఎన్.హేమసుందర్, శారద, రచయిత్రి శ్రేయమంజరి, రేడియో జాకీ హేమలత తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలకు సహకరించాలి



మాట్లాడుతున్న ఎస్‌ఆర్పీ మన్మథరావు

దత్తిరాజేరు: ఉపాధి హామీ పథకం ద్వారా 2023–24 మార్చి వరకు గ్రామాల్లో చేపట్టిన మెటీరి యల్ వర్క్‌లపై త్వరలో సామాజిక తనిఖీలు(సోషల్ ఆడిట్) నిర్వహించనున్నామని ఎస్‌ఆర్పీ మన్మథరావు తెలిపారు.స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులతో శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. సోషల్ ఆడిట్‌కు ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులు సహకరించాలని కోరారు. మండలంలోని 35 గ్రామ పంచాయతీల్లో 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.19.26 కోట్లతో 1309 పనులు చేశామని వివరించారు. గ్రామాల్లో ఆడిట్ సిబ్బంది ఆయా పనులను పరిశీలించాలని, నిబంధనల మేరకు పనులు జరిగాయా లేదా, నాణ్యతా ప్రమాణాలు పాటించారా లేదా అనే వివరాలతో నివేదిక తయారు చేయాలని సూచించారు.ఆడిట్ సిబ్బంది ఇచ్చిన నివేదికను మండలస్థాయిలో నిర్వహించే ప్రజావేదికలో చదివి వినిపిస్తామని చెప్పారు.

అస్తవ్యస్తం.. ఆర్థిక భారం







గంగుబూడి గ్రామంలో..

- గ్రామాల్లో అస్తవ్యస్తంగా వీధి దీపాల నిర్వహణ
- పగటి పూట కూడా వెలుగుతున్న లైట్లు
- పంచాయతీలపై విద్యుత్ చార్జీల భారం
- ఎల్.కోట మండలంలో విద్యుత్ బిల్లుల బకాయి: రూ.57,65,757

ఎల్.కోట మండలంలో గ్రామాల వారీగా వీధిలైట్ల విద్యుత్ బిల్లుల బకాయిల వివరాలు...	
మార్లాపల్లి	రూ 1,00,702
రేగ	రూ.4,80,374
పోతంపేట	రూ.3,04,824
రంగాపురం	రూ.1,17,635
రంగరాయపురం	రూ.4,74,952
రెల్లిగౌరమ్మపేట	రూ.2,72,131
శ్రీరాంపురం	రూ.1,09,212
తలారి	రూ.1,52,883
వీరభద్రపేట	రూ.51,788
లింగంపేట	రూ.2,05,153
లచ్చింపేట	రూ.6,24,111
రెల్లిపేట	రూ.1,04,196
కొట్యాడ	రూ.6,837
కొత్తపాలెం	రూ.4,455
కొత్తగంగుబూడి	రూ.19,038
జమ్మాదేవిపేట	రూ.19,812
గేదులవానిపాలెం	రూ.5,28,355
గనివాడ	రూ.8,70,600
గంగుబూడి	రూ.25,802
దాసుళ్లపాలెం	రూ.6,46,881
చందులూరు	రూ.1,62,012
మల్లివీడు	రూ.25,374
లక్కవరపుకోట	రూ.4,52,631

లక్కవరపుకోట: మండలంలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. పలు గ్రామాల్లో వీధి లైట్లు వెలిగితే ఆగవు, ఆగి తే వెలగని పరిస్థితి. చాలా గ్రామాల్లో ఆటోమేటిక్ సిస్టమ్ లేకపోవడం, ఉన్న చోట పాడవడంతో విద్యుత్ దీపాలు పగలు, రాత్రి నిరంతం వెలుగుతునే ఉన్నాయి. దీంతో పంచాయ తీలకు అధిక మొత్తంలో విద్యుత్ బిల్లులు వస్తున్నాయి.

సెన్సార్ పద్ధతిలో సాయంత్రం ఆరు గంటలకు వెలిగి ఉదయం ఆరు గంటలకు ఆగిపోయే విధంగా ఆటోమేటిక్ సిస్టమ్ ఉన్నప్పటికీ ఎక్కడా ఇది పని చేస్తున్నట్లు కనిపించడం లేదు. లైట్లు 24 గంటలూ వెలుగుతునే ఉండడం వల్ల లైట్లు పాడవడంతో పాటు విద్యుత్ బిల్లులు కూడా అధికంగా వస్తోంది. పాడైన లైట్ల స్థానంలో కొత్తవి వేసేందుకు, విద్యుత్ బిల్లుల చెల్లింపులకే పంచా యతీల ఆదాయం సరిపోతుండడంతో అభివృద్ధి కుంటిపడుతోంది. మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో సుమారు రూ.57.66 లక్షల విద్యుత్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు విద్యుత్ సబ్ ఇంజినీర్ వెంకటసత్యం తెలిపారు.

నెలాఖరుకు బిల్లులు చెల్లించాలి



పంచాయతీల్లో పేరుకు పోయిన విద్యుత్ బిల్లుల బకాయిలను చెల్లించాలని ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు సూచించాం. వీధిలైట్ల విద్యుత్ బిల్లులను 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి చెల్లించాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈనెలాఖరుకు బిల్లులు చెల్లించేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలి.

– సింగంపల్లి అప్పారావు, ఎంపీడీఓ

అన్నింటికీ ఆర్థిక సంఘం నిధులే ఆధారం

పంచాయతీల్లో అన్ని పనులకూ ఆర్థిక సంఘం నిధులే వినియోగించుకోవాలని ప్రభుత్వం చెబుతోందని, అవి దేనికీ సరిపోవడం లేదని పలు గ్రామాల సర్పంచ్‌లు అంటున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి తాగునీరు,పారిశుద్ధ్య నిర్వహణ,కాలువల నిర్మాణం,పారిశుద్ధ్య కార్మికులకు జీతభత్యాల చెల్లింపు వంటివి చేసుకునేందుకు వెసులుబాటు ఉంది. అయితే విద్యుత్ బిల్లులను కూడా 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచే చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 15వ ఆర్థిక సంఘం నిధులు అంతంత మాత్రంగానే వస్తే ఇవి విద్యుత్ బిల్లుల చెల్లింపులకే సరిపోతే తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, సిబ్బంది జీతభత్యాల పరిస్థితి ఏంటని సర్పంచ్‌లు, పంచాయతీల అధికారులు అయోమయంలో ఉన్నారు.

వార్డు మెంబర్‌గా గెలవగలవా..?

- మాజీ సీఎం జగన్‌ను విమర్శించే స్థాయి జనసేన నేత శ్రీనివాస్‌కు లేదు
- తన స్థాయి ఏంటో తెలుసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు



విలేకరులతో మాట్లాడుతున్న అగ్రహారం వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ అని చెప్పుకుంటూ తిరుగుతున్న విజనగిరి శ్రీనివాసరావుకు వార్డు మెంబర్‌గా కూడా గెలిచేస్థాయి లేకపో యినప్పటికీ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని జి.అగ్రహారానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ ఎంపీ టీసీ, వార్డు మెంబర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. జి.అగ్రహారంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొసిరెడ్డి రమణ, బూరాడ మహేష్, తలచుట్ల రమణ, మజ్జి శంకర్, పప్పల శంకర్, డబ్బాడ జగన్నాథం తదితరులు మాట్లాడారు. జి.అగ్రహారంలో ఒక వార్డులో తమ మెంబర్‌తో రాజీనామా చేయిస్తామని, జనసేన నాయకుడు శ్రీనివాసరావుకు సత్తా ఉంటే వచ్చి పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. అలాంటి వ్యక్తికి మాజీ సీఎం జగన్‌ను విమర్శించే స్థాయి, అర్హత లేదన్నారు. ఎమ్మెల్యే కళా వెంకటరావు పక్కన కూర్చునే అర్హత లేదని తమ వెంట రావొద్దని శ్రీనివాసరావుకు టీడీపీ నాయ కులు చెబుతున్నప్పటికీ సిగ్గు లేకుండా వారి వెనక వెళుతున్నాడని అన్నారు. మాట్లాడే ముందు తన అర్హత, స్థాయి ఏంటో చూసుకుంటే మంచిదని హితవు పలికారు. ఆయన నీతి, అవినీతి అంటూ మాట్లాడుతుంటే గురివిందగింజ సామెత గుర్తుకొస్తోందని స్థానికంగా అంతా చర్చించుకుంటున్నారని అన్నారు.

విధుల నుంచి తొలగించడమే మహిళలకిచ్చే కానుకా?



కర్లాం వెంకట్రామా పాలీ్ట్రస్ వద్ద మహిళా కార్మికుల నిరసన దీక్ష

చీపురుపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా కార్మికులను తొలగిస్తూ కర్లాం వద్ద ఉన్న శ్రీ వెంకట్రామా పాల్ట్రీస్ యాజమాన్యం మహిళా లోకాన్ని తీవ్రంగా అవమానించిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంబల్ల గౌరునాయుడు మండిపడ్డారు. పాల్ట్రీస్ పరిశ్రమ ఎదుట 25 మంది మహిళా కార్మికులు శనివారం ప్రారంభించిన రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం ఇక్కడ కార్మికులపై కక్ష కట్టిందన్నారు. అగ్రిమెంట్ ప్రకారం అమలు చేయాల్సిన వేతన ఒప్పందం అమలు చేయకుండా కార్మికులను వేధింపులకు గురిచేయడం అన్యాయమన్నారు. ఇక్కడి పరిశ్రమలో పని చేస్తున్న 25 మంది మహిళా కార్మికులను ఛత్తీస్‌గఢ్‌కు బదిలీ చేయడం విచారకరమన్నారు. 13 ఏళ్లుగా ఇదే పరిశ్రమలో పని చేస్తున్న వారిని ఉన్నఫలంగా ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లమనడం దారుణమన్నారు. మహిళా కార్మికులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

'యువత పోరు'ను విజయవంతం చేయండి

- విద్యార్థులు, నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం మోసం చేసింది
- వారి తరఫున వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రంలో 'యువత పోరు' పేరిట ధర్నా
- విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత, పార్టీ శ్రేణులు హాజరు కావాలి
- తొమ్మిది నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అప్పు రూ.1.40 లక్షల కోట్లు
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: విద్యార్థులు, నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండగడుతూ ఈనెల 12 జిల్లా కేంద్రంలో 'యువత పోరు' పేరిట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత, వైఎస్సార్‌సీపీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి ప్రభు త్వం నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. యువత, విద్యార్థుల కోసం ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీనీ సీఎం చంద్రబాబునాయుడు అమలు చేయడం లేదని మండిపడ్డారు.నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు భృతి ఇస్తామని చెప్పారని, ఆ పథకానికి బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదన్నారు. అలాగే జాబ్ క్యాలెండర్ ఊసే లేద న్నారు. తల్లికి వందనం పథకాన్ని ఒక ఏడాది ఎగ్గొట్టారని, తాజా బడ్జెట్‌లో పూర్తిస్థాయిలో నిధులు కేటాయించకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో నూ రూ.1.40 లక్షల కోట్లు అప్పు చేశారని, ఆ డబ్బులతో ఏం చేశారో సీఎం చంద్రబాబునాయుడు ప్రజలకు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం పేరిట రైతులకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం చేస్తామని కూటమి మేనిఫెస్టోలో పేర్కొన్నార ని, ఒక్క రైతుకైనా పెట్టుబడి సాయం అందించారా అని నిలదీశారు.50 ఏళ్లు దాటిన ఎస్సీ,ఎస్టీ,బీసీలకు పింఛన్ ఇస్తామని ఊరూరా ఊదరగొట్టారని, ఎంతమందికి పింఛన్ ఇచ్చారో చెప్పాలన్నారు. ఒక్కరికి కూడా కొత్తగా పింఛన్ ఇవ్వకపోగా, ఉన్న పింఛన్లను తొలగించేస్తు న్నారని ఆరోపించారు. పల్లెల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు వెలశాయని, మద్యం ఏరులై పారుతోందన్నారు.

12న వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

ఈనెల12వ తేదీన స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే అప్పలనరసయ్య తెలిపారు. నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు గార తవుడు, పార్టీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, సీనియర్ నాయకులు మండల సురేష్,కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాథరావు, పి.నారాయణమూర్తి, కె.చిన్నపైడన్న, కె.రాముునాయుడు, ఇనుమల రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు గడసాంలో వైద్యశిబిరం

దత్తిరాజేరు: గడసాం గ్రామంలో విజయనగరం సాయి సూపర్ స్పెషాలిటీ(శ్రీరామ్మూర్తి) ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ మాజీ ఎంపీటీసీ నేతేటి వెంకటరమణ శనివారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం కొనసాగుతుందని చెప్పారు. పక్షవాతం, ఎముకులు, నరాలు, నడుము, చెవి,ముక్కు,గొంతు, కంటి, స్త్రీలకు సంబంధించిన, తది తర వ్యాధులకు స్పెషలిస్టు వైద్యులు పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారని, గ్రామస్తులతో పాటు చుట్టు పక్క గ్రామాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.

లోక్‌అదాలత్ ద్వారా సత్వర న్యాయం



చీపురుపల్లి: కేసులు రాజీ చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రేమలత

చీపురుపల్లి: లోక్‌అదాలత్ ద్వారా ఇరువర్గాలకు సత్వర న్యాయం లభిస్తుందని జూనియర్ సివిల్ జడ్జి వై.ప్రేమలత చెప్పారు. స్థానిక కోర్టు హాల్‌లో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈసందర్భంగా మొత్తం 566 కేసులను రాజీ చేశారు. అందులో ఎస్‌టీసీఎస్ కేసులు 495, సివిల్ 26 , క్రిమినల్ 40, పీఎల్‌సీఎస్ కేసులు 5 ఉన్నాయి. అంతకుముందు ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడిన కేసులకు అప్పీల్ ఉండదని తెలిపారు.లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేసుల పేరుతో ఏళ్ల తరబడి విలువైన సమయం, డబ్బు వృథా చేసుకోకుండా లోక్‌అదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా అందరికీ మేలు జరుగుతుందని చెప్పారు. లోక్ అదాలత్‌లో కేసుల రాజీ కోసం న్యాయవాదులు, పోలీసుశాఖ కూడా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డి.రఘు, బి.త్రినాథరావు, మెహర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

321 కేసులు పరిష్కారం

గజపతినగరం: స్థానిక సివిల్ కోర్టులో శనివారం జాతీయ మెగాలోక్‌అదాలత్ నిర్వహించా రు. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి సివిల్,క్రిమినల్ తదితర 321 కేసులను రాజీమార్గంలో పరిష్కరించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి రాజీయే రాజమార్గమని అన్నారు. దీర్ఘ కాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

ఎస్.కోటలో 216 కేసులు పరిష్కారం

శృంగవరపుకోట: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జడ్జి ఎస్.వాణి అధ్యక్షతన శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. 216 కేసులను రాజీమార్గంలో పరిష్కరించినట్టు కోర్టు వర్గాలు తెలిపాయి. సివిల్ 21, చెక్ బౌన్స్ 22, మనోవర్తి 2, బ్యాంక్ ప్రీలిటిగేషన్ 2, క్రిమినల్ 134, బి.ఎస్.ఎన్.ఎల్ కేసులు 45 పరిష్కరించారు. ఈసంద ర్భంగా న్యాయమూర్తి వాణి మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని, కాస్తంత ఓర్పు, సహనం వహించి కేసులను రాజీ చేసుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. న్యాయవాదులు, బ్యాంక్ ఉద్యోగులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



గజపతినగరం: కేసులు పరిష్కరిస్తున్న జడ్జి కనకలక్ష్మి



శృంగవరపుకోట: కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తి వాణి

ఘనంగా మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లోని విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకు అతిథులుగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ అందివచ్చిన అవకాశాలను సద్వినియోగించుకుని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సత్కరించారు. ఎల్.కోటలోని వెలుగు కార్యాలయంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కేక్ కట్ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



శృంగవరపుకోట: ఎస్‌కోటలో ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు



బొండపల్లి: గొట్లాంలో మహిళలను సత్కరిస్తున్న పిరమిడ్ సేవాదళ్ సభ్యులు



శృంగవరపుకోట: బొడ్డవరలో మహిళలను సన్మానిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు



శృంగవరపుకోట: ఎస్.కోటలో కుట్టు శిక్షణ కేంద్రంలో మహిళను సన్మానిస్తున్న కేంద్రం యజమాని సూర్యారావు



లక్కవరపుకోట: వెలుగు కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లలితకుమారి



చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి అవంతి కళాశాలలో వేడుకలు



శృంగవరపుకోట: ఎస్.కోట వివేకానంద డిగ్రీ కళాశాలలో విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఐటీ ప్రొఫెషనల్ మాధురి



చీపురుపల్లి రూరల్(గరివిడి): జనవిజ్ఞానవేదిక సమతా విభాగం ఆధ్వర్యంలో చీపురుపల్లి లయన్స్ క్లబ్‌లో మహిళలకు సన్మానం



కొత్తవలస: తుమ్మికాపల్లిలోని వాగ్దేవి కళాశాలలో కేక్ కట్ చేస్తున్న అధ్యాపక సిబ్బంది



చీపురుపల్లి రూరల్(గరివిడి): రామలింగపురం పాఠశాలలో హెచ్ఎం పద్మావతి ఆధ్వర్యంలో వేడుకలు